TGTEL/25/A0827
# ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 282 | సోమవారం 05-10-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## నిరసనల్లో మహిళా జర్నలిస్టులపై పోలీసుల లైంగిక వేధింపులు..




జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనలు.
ముగ్గురు మహిళా జర్నలిస్టుల ఫిర్యాదు.
పోలీసులపై లైంగిక వేధింపుల ఆరోపణలు.
ఫిర్యాదులు క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ.

## అవును..

విమానాన్ని కూల్చేయాలనుకున్నా:

నేరాన్ని అంగీకరించిన కోపైలట్




## జాన్వీ ఏఐ వీడియోపై హైదరాబాద్‌లో కేసు నమోదు




సినీ నటి జాన్వీ కపూర్ ఏఐ వీడియో పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మల్లమ్మకుంట రైతులకు శుభవార్త

### నష్టపరిహారం పెంచాల్సిందిగా సీఎంని కోరిన సంపత్ కుమార్

**సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**



అలంపూర్ నియోజక వర్గంలోని తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించబోయే మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి అయ్యి భూ నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చలు జరిపారు. ఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు పదహారు లక్షల యాభై వేలు రూపాయలు కాకుండా ఆ నష్ట పరిహారాన్ని( మరింత పెంచాలని ముఖ్యమంత్రి సంపత్ కుమార్ కోరారు. సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిని కోల్పోయే రైతులకు ఇబ్బంది లేకుండా తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయంలో సంపత్ కుమార్ కీలకంగా వ్యవహరించి అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు చూపుతున్న శ్రద్ధను సీఎం ప్రశంసించారు.
ఈ సమావేశంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు.

# 2029లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం: చంద్రబాబు



తెనాలి: ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2029లోపు వందశాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. 12 ఏళ్లలో నాలుగు కోట్లకుపైగా పక్కా ఇళ్లు నిర్మించిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణ పైలెట్ ప్రాజెక్టుకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. "ప్రతి కుటుంబానికి భరోసా.. కూటమి ప్రభుత్వం. సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తాం. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీలో ఇళ్ల నిర్మాణం చేస్తున్నాం. ఈ సాంకేతికతతో రెండేళ్ల సమయానికి బదులుగా.. మూడు నెలల్లోనే నిర్మాణం పూర్తవుతుంది. ఇలా 117 ఇళ్ల నిర్మాణాన్ని ప్రయోగాత్మకంగా చేపడుతున్నాం.

పేజి 2లో ▶

## వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు

6 గ్యారెంటీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు.



- మైనారిటీలకు రూ.4 వేల కోట్ల హామీ ఏమైందని ప్రశ్న.
- మైనారిటీ సంక్షేమ నిధులు తగ్గాయని ఆరోపణ.
- మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని విమర్శ.
- కళ్యాణలక్ష్మి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్.
- 2 లక్షల మంది సాయం కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడి.
- గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని ఆరోపణ.
- కాళేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ.

2లో

## గృహ నిర్మాణంలో నవ శకం మొదలైంది:

### డిప్యూటీ సీఎం పవన్



# తెలంగాణలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉంది: కవిత



హైదరాబాద్: రాష్ట్రంలో కరవు పరిస్థితి చూస్తుంటే బాధగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరుణయాగం చేసి.. చేతులెత్తేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికీ కరవు మండలాలను ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటిస్తే.. రైతులకు కేంద్రం సాయం చేస్తుందని చెప్పారు. మీడియా సమావేశంలో కవిత ఈమేరకు మాట్లాడారు.
"కృష్ణ జలాలు కుప్పం వరకు తరలిపోయాయి. మన పాలమూరుకు రాని పరిస్థితి. సీఎం రేవంత్‌రెడ్డి.. చంద్రబాబుకు నీళ్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. హైదరాబాద్ సహా చాలా పట్టణాల్లో నీటి కొరత ఉంది. సాగుకు ఆరేడు గంటలకు మించి విద్యుత్ ఎక్కడా రావడం లేదు. కరెంటు కోతలు నిరూపించేందుకు కొండారెడ్డిపల్లికీ వస్తాను. ప్రభుత్వం రైతులకు కరెంటు ఇచ్చి తీరాల్సిందే" అని కవిత పేర్కొన్నారు.

పేజి 2లో ▶

# త్వరలోనే తీపి కబురు

### పోడు భూముల సమస్యను పరిష్కరిస్తా

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశంలో మంత్రి పొంగులేటి పాల్గొని, ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, బృందాలుగా గ్రామ, మండల స్థాయిలో విస్తృతంగా పనిచేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రజాపాలనలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా ముందుకు సాగుతున్నా...

పేజి 2లో ▶

# ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

- ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన
- శిలల మండలాన్ని దాటిన తవ్వకాలు
- ఐదారు నెలల్లో సుమారు 700 మీటర్ల పురోగతి
- అదనపు యంత్రాలు, జర్మనీ నుంచి లోకోమోటివ్‌తో పనుల వేగం పెంపు
- 2028 జూన్ నాటికి నీటి సరఫరా లక్ష్యం.. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- -మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి




## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం:

### ఆలూరు సీఐ

- దేవరగట్టు బన్ని ఉత్సవంలో అల్లర్లకు పాల్పడొద్దు: పోలీసులు.
- విరుపాపురంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.
- తనిఖీల్లో 62 రింగు కర్రలు స్వాధీనం.
- పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచన.



# సంపాదకీయం

## ఇక్కడా... అక్కడా ఒకటి మిస్!

రాజకీయ ప్రత్యర్థులను ఆత్మరక్షణలోకి నెట్టడంలో తెలంగాణ సీఎం చూపిస్తున్న తెగువను ఏపీ సీఎం చంద్రబాబు ఒంటబట్టించుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు భావిస్తూ ఉండగా.. నాయకులు, కార్యకర్తలను కలుపుకొని వెళ్లడంలో చంద్రబాబును చూసి తమ సీఎం రేవంత్ నేర్చుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు.
రేవంత్‌లో అంతులేని తెగువ ఉంది. రాజకీయ రణ క్షేత్రంలో ప్రత్యర్థులను మాటలతో చీల్చి చెండాడడంలో మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన ఏ మాత్రం తీసిపోరు. అధికారంలో ఉండి కూడా ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడవేయగల నేర్పరితనం రేవంత్ సొంతం. అయితే పార్టీలో అందరినీ కలుపుకొని వెళ్లడంలో మాత్రం ఆయనకు మైనస్ మార్కులే వేయాల్సి ఉంటుంది.
ఇబ్బందికర పరిస్థితి ఎదురైనప్పుడల్లా రేవంత్ అఫెన్స్ మార్గాన్ని ఎంచుకుంటారు. రాజకీయాల్లోనే కాదు ఏ అంశంలోనైనా డిఫెన్స్‌లో ఉండటం కన్నా అఫెన్స్‌లో ఉండటమే వాంఛనీయం.
తెలంగాణ వనరులను కేసీఆర్ కుటుంబం దోచుకుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం ద్వారా తమ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల నుంచి ఆయన ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు.
కాంగ్రెస్ పార్టీలో అత్యధికులు రేవంత్ వ్యవహార శైలి పట్ల సంతోషంగా లేని మాట వాస్తవం. ఒకరిద్దరు మినహా మిగతా మంత్రులలో ఏదో తెలియని అసంతృప్తి! ఎమ్మెల్యేలలో కూడా ఇదే పరిస్థితి. రాజకీయ ప్రత్యర్థులను అలవోకగా ఆత్మరక్షణలో పడవేయగలుగుతున్న రేవంత్ ఆయా సందర్భాలలో లౌక్యం కొరవడటం, అందరినీ కలుపుకొని వెళ్లలేక పోవడం వల్ల సొంత పార్టీ వ్యవహారాల్లో ఆత్మరక్షణలో పడుతున్నారు.
రాజకీయ గురువు చంద్రబాబుతో పోల్చితే రేవంత్‌లో తెగువ, తెంపరితనం ఎక్కువ. అయితే సహనం విషయంలో మాత్రం రేవంత్ చంద్రబాబుకు సరిరారు. భూదేవికి ఉన్నంత ఓర్పు చంద్రబాబుకు ఉంటుంది. రాజకీయంగా తనను తీవ్రంగా దూషించే వాళ్లను కూడా

## ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను దాటాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,
అక్టోబర్ 4: శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులను అధిగమించి కీలక ముందడుగు వేశామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బలహీన శిలల మండలాన్ని (షియర్ జోన్) జాగ్రత్తగా దాటడంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైందన్నారు. అదనపు యంత్రాలను రంగంలోకి దించి, తవ్విన రాళ్లు, మట్టిని బయటకు తరలించే వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో వేగంతోపాటు కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టుల అమలుపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, అదనపు యంత్రాల వినియోగంపై చర్చించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీటిని అందించి, ఏళ్ల తరబడి వేధిస్తున్న నీటి కొరతను తీర్చాలన్నదే లక్ష్యమని తెలిపారు. 2028 జూన్ నాటికి నీటిని అందించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ఐదారు నెలల్లో 700 మీటర్లు**

గడిచిన ఐదారు నెలల్లో సొరంగం తవ్వకాలు సుమారు 700 మీటర్లు ముందుకు సాగినట్లు ప్రాజెక్టు బృందం మంత్రికి వివరించింది. అవుట్‌లెట్ వైపు సుమారు 450 మీటర్లు, ఇన్‌లెట్ వైపు 250 మీటర్ల మేర పురోగతి నమోదైందని తెలిపింది. తీవ్రమైన భూగర్భ, సాంకేతిక సమస్యలతోపాటు యంత్రాలు, తవ్విన పదార్థాల రవాణాలో ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ఈ పురోగతి సాధించినట్లు పేర్కొంది. మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు మిగిలి ఉన్నాయని వివరించింది. అత్యంత ప్రమాదకరమైన షియర్ జోన్‌ను దాటడం ప్రాజెక్టులో ముఖ్యమైన ముందడుగని ఉత్తమ్ పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసిన అధికారులు, కార్మికుల కృషిని అభినందించారు. ఈ పురోగతిని కొనసాగిస్తూ సొరంగంలో 20 కిలోమీటర్లకు పైగా లోపల పనిచేస్తున్న సిబ్బంది భద్రతను కాపాడేందుకు అధికారులు, గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాగ్రత్తగా సాగిన తవ్వకాలు
సొరంగం పనులకు నేతృత్వం వహిస్తున్న భారత సైన్యానికి చెందిన సొరంగ నిర్మాణ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఇన్‌లెట్ వద్ద ఎదురైన పరిస్థితులను వివరించారు.
బలహీనమైన నేల, రాళ్లు ఒక్కసారిగా విరిగిపడే రాక్ బర్స్ట్ వంటి ప్రమాదకర పరిస్థితుల కారణంగా మరో ప్రమాదం జరగకుండా తొలి నెలల్లో తవ్వకాల వేగాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) చిక్కుకుపోయిన ప్రాంతాన్ని చుట్టి వెళ్లేలా చేపట్టిన మళ్లింపు తవ్వకాల్లో మరింత బలహీనమైన శిలల మండలం ఎదురైందని వివరించారు. ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటేందుకు 140 మిల్లీమీటర్ల సీమ్‌లెస్ పైపులతో తవ్వకాలు జరిగే భాగానికి ముందుగా గొడుగు మాదిరి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బలమైన రిబ్‌లను అమర్చడం, దశలవారీగా తవ్వడం, ముందున్న శిలల పరిస్థితిని తెలుసుకునేందుకు పరీక్షా డ్రిల్లింగ్ చేయడం, అదనపు రక్షణ ఏర్పాట్లతో ప్రమాదాలను నియంత్రిస్తూ ముందుకు సాగినట్లు చెప్పారు. ప్రస్తుతం శిలల పరిస్థితి మెరుగుపడుతుండటంతో సాధారణంగా పనులు సాగించే అవకాశం ఏర్పడుతోందని తెలిపారు.

**యంత్రాలతో వేగం పెంపు**

ప్రస్తుతం రెండు వైపులా కలిపి రోజుకు సుమారు ఎనిమిది మీటర్ల మేర పురోగతి నమోదవుతోందని ప్రాజెక్టు బృందం తెలిపింది. నిరంతరంగా సాధిస్తున్న పురోగతి రోజుకు ఏడు నుంచి ఏడున్నర మీటర్లుగా ఉందని, ఒకట్రెండు రోజుల్లో పది మీటర్లకు కూడా చేరిందని వివరించింది. అవుట్‌లెట్ వద్ద మూడు డ్రిల్లింగ్ భుజాలున్న బూమర్ యంత్రం ఇప్పటికే పనిచేస్తోందని, అక్కడ పనులు అవసరమైన వేగానికి చేరువలో ఉన్నాయని తెలిపింది. ఇన్‌లెట్ వద్ద కూడా ఇదే తరహా మరో యంత్రం అక్టోబరులో అందుబాటులోకి రానుందని పేర్కొంది. విద్యుత్‌తో నడిచే లోడర్లు, అధునాతన ఎక్స్‌కవేటర్లను కూడా పనుల్లో వినియోగిస్తున్నట్లు వివరించింది. జర్మనీ నుంచి తెప్పిస్తున్న రైలు ఇంజిన్ (లోకోమోటివ్) అక్టోబర్ నెలాఖరుకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వినియోగంతో తవ్విన రాళ్లు, మట్టిని వేగంగా బయటకు తరలించవచ్చని, తద్వారా ఒక్కో దఫా పనికి పట్టే సమయం తగ్గుతుందని వివరించారు. సొరంగంలో 21 కిలోమీటర్ల వరకు దూరం నుంచి తవ్విన పదార్థాలను తరలించాల్సి రావడం ప్రధాన అవరోధంగా ఉందన్నారు.
తరలింపు ఆలస్యమైతే రాళ్లు, మట్టి లోపల పేరుకుపోయి, వాటిని తొలగించే వరకు తవ్వకాలు నిలిపివేయాల్సి వస్తోందని తెలిపారు. గతంలో ఒక్క దఫా పని చక్రం పూర్తయ్యేందుకు సుమారు 48 గంటలు పట్టేదని, ప్రస్తుతం దానిని 20 నుంచి 24 గంటలకు తగ్గించినట్లు ప్రాజెక్టు బృందం వివరించింది. అదనపు యంత్రాలు, వేగవంతమైన తరలింపు వ్యవస్థతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించగలమని అంచనా వేసింది. అక్టోబర్ చివరి లేదా నవంబర్ ప్రారంభం నుంచి పనుల వేగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అవసరమైన యంత్రాలను సకాలంలో సమకూర్చి, తవ్వకాల ప్రతి దశలో సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు.

**2028 మే--జూన్‌లో ప్రధాన సొరంగం అనుసంధానం లక్ష్యం**

టన్నెల్--1లో రెండు వైపుల నుంచి సాగుతున్న తవ్వకాలు 2028 మే--జూన్ నాటికి కలిసే దశకు చేరుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. తవ్వకాలతోపాటే సొరంగం లోపలి గోడలను బలపరిచే స్ప్రే లైనింగ్ పనులు చేపడుతున్నారని, దీంతో సొరంగం అనుసంధానం పూర్తయ్యేలోపే లైనింగ్‌లో అధిక భాగాన్ని పూర్తి చేసే అవకాశం ఉందని సమీక్షలో వివరించారు. ప్రధాన సొరంగంతోపాటు టన్నెల్--2, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఇతర అనుబంధ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. వీటిలో

## 2029లోపు ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని భ్రష్టు పట్టించింది. ఎక్కడో కొండల్లో.. గుట్టల్లో మంజూరు చేసింది. నివాసయోగ్యం కాని ఇళ్లను మంజూరు చేస్తే ఎవరికైనా లాభం ఉంటుందా? కరవు సీమను సిరుల సీమగా మారుస్తామని హామీ ఇచ్చాం. రిలయన్స్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి.
బుర్రిపాలెంలో ఇంకో హీరో వచ్చారు
బుర్రిపాలెం అంటే సూపర్‌స్టార్ కృష్ణ గుర్తొస్తారు. ఇప్పుడు అక్కడ ఇంకో హీరో వచ్చారు. ఆయనే పెమ్మసాని. కృష్ణ సినీ హీరో అయితే.. పెమ్మసాని పొలిటికల్ హీరో. అభివృద్ధి చేయడంలో పెమ్మసాని ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. నాకు కేబినెట్‌లో మొదట గుర్తొచ్చేది నాదెండ్ల మనోహర్. ధరలు పెరగకుండా ఆయన సమర్థంగా పనిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కోసం త్యాగం చేసిన సీనియర్ నేత రాజేంద్రప్రసాద్. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అనునిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు” అని చంద్రబాబు అన్నారు.

**చంద్రబాబు విజన్.. దేశానికే దిక్సూచి: శివరాజ్‌సింగ్**

మధ్యప్రదేశ్‌కే కాదు.. ఏపీకీ తాను మామయ్యనేనని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో నిర్మించనున్న ఇళ్లకు సీఎం చంద్రబాబుతో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు విజన్ దేశానికే దిక్సూచిగా మారనుందని చెప్పారు. ఆయన సంకల్పం చాలా గొప్పదన్నారు. టెక్నాలజీపై ముందే ఆలోచించి కొత్త అధ్యాయాన్ని ఏపీలో అమలు చేస్తున్నారని చెప్పారు.

## గృహ నిర్మాణంలో నవ శకం మొదలైంది:

మొదటి పేజీ తరువాయి

అమరావతి: త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో రాష్ట్రంలో గృహ నిర్మాణంలో నూతన శకం మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ 2.0 కింద 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనపై పవన్ స్పందించారు. దేశంలోనే తొలిసారిగా త్రీడీ ప్రింటింగ్ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ రంగంలో వినూత్నమైన ఘట్టానికి తెరలేచిందని అభిప్రాయపడ్డారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ పైలట్ ప్రాజెక్టును ఇక్కడ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక త్రీడీ సాంకేతికతతో బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో 177 ఇళ్ల నిర్మాణం చేపట్టడంపై అభినందనలు తెలిపారు. కేవలం 10 రోజుల్లోనే పూర్తిస్థాయి ఇంటి నిర్మాణం, వ్యర్థాలను గణనీయంగా తగ్గించడంతో పాటు నాణ్యత, దృఢత్వం పెరుగుతాయని పవన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, సాంకేతిక ఆవిష్కరణలకు మద్దతుగా నిలుస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతికత, వేగం, నాణ్యత, సంక్షేమం.. ఈ నాలుగింటినీ అనుసంధానిస్తూ కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తోందన్నారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం:

మొదటి పేజీ తరువాయి

హొలహర్వి: దేవరగట్టులో నిర్వహించే బన్ని ఉత్సవంలో ఎలాంటి అల్లర్లకు పాల్పడ వద్దని ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి అన్నారు. హొలహర్వి మండలం విరుపాపురం గ్రామంలో ఆదివారం హొలహర్వి, హొళగుంద ఎస్సైలు ఈశ్వరరావు, దిలీప్ కుమార్, ఆలూరు సర్కిల్ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 62 రింగు కర్రలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా అందరూ కలిసి కట్టుగా నిర్వహించుకోవాలని సూచించారు. గొడవలు, అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## త్వరలోనే తీపి కబురు

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపిస్తూ రాష్ట్రంలోని రైతులకు, సామాన్యులకు భూసమస్యల నుంచి ఊరట కలిగిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని మంత్రి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తరతరాలుగా పోడు చేసుకుంటూ, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారి భూసమస్యల పరిష్కారంపై, అటవీ భూములకు సంబంధించి కొన్ని అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున, కేంద్రంతో సంప్రదించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.
ప్రభుత్వం దానిపై ఆలోచన చేసి కార్యరూపం దాల్చేలా త్వరలోనే తీపి కబురు ప్రకటిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు.

## మల్లన్నగండి జలాశయంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతు

నర్మెట్ట: జనగామ జిల్లా నర్మెట్ట మండల పరిధిలోని మల్లన్నగండి జలాశయంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గల్లంతయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన పడాల కల్యాణ్(27) ఆదివారం సెలవు దినం కావడంతో ఎనిమిది మంది మిత్రులతో కలిసి నర్మెట్ట మండలం దొంగ చెలిమి తండా శివారులో ఉన్న జలాశయం వద్దకు వెళ్లాడు. మిత్రులతో కలిసి చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలను తిలకించి.. అనంతరం గేట్ల ప్రాంతం నుంచి ప్రమాదవశాత్తు జలాశయంలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది యువకుడి కోసం గాలింపు చేపట్టారు.



## నిరసనల్లో మహిళా జర్నలిస్టులపై పోలీసుల లైంగిక వేధింపులు..

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రెండు రోజులుగా ఆందోళనకారులు నిరసనలు కొనసాగిస్తున్నారు. శనివారం నిరసన జరుగుతున్న సమయంలో పోలీసు సిబ్బంది తమను లైంగికంగా వేధించారని ముగ్గురు మహిళా జర్నలిస్టులు (ఙశీఎవఅ యశీబతీఱఎశ్రీఱర౦) ఫిర్యాదు చేశారు. పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుంటున్న సమయంలో అక్కడ మహిళా సిబ్బంది ఎవరూ లేకపోవడాన్ని ప్రశ్నించినందుకు ఏసీపీ వివేక్ భగత్ తమను అసభ్యంగా తాకుతూ వెనక్కి నెట్టేశారని ఆరోపించారు. దీంతో వారి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ కోసం ఈ ఫిర్యాదులను క్రైమ్ బ్రాంచ్ అధికారుల(జతీఱఎవ దీతీఱఅఎష్ట్ర)కు బదిలీ చేసినట్లు దిల్లీ పోలీసులు వెల్లడించారు.
మరోవైపు ఈ నిరసనల్లో ఇప్పటి వరకు వెయ్యి మందికిపైగా నిరసనకారులను అదుపులోకి తీసుకొని, కొన్ని గంటల అనంతరం వదిలేసినట్టు పోలీసులు (ఐవశ్రీష్ట్రఱ ౯శీశ్రీఱఎవ) వెల్లడించారు. ఆందోళనలపై నిషేధం ఉన్నప్పటికీ సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాల నేతలు జంతర్‌మంతర్ వద్ద గుమిగూడడంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఆదివారం కూడా నిరసనలు కొనసాగే అవకాశం ఉండడంతో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్‌కుమార్ వైదొలగకపోతే ఈనెల 10న దిల్లీలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వెల్లడించింది. దేశప్రజలంతా ఈ నిరసలో పాల్గొనాలని పిలుపునిచ్చింది.
ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మహిళా జర్నలిస్టులపై అనుచిత చర్యలకు పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని హోంమంత్రి అమిత్‌షాను ప్రశ్నించారు.

## అవును.. విమానాన్ని కూల్చేయాలనుకున్నా:

మొదటి పేజీ తరువాయి

షైదుబాయ్ విమానాన్ని హైజాక్ చేయడానికి యత్నించాడని అనుమానిస్తున్న కో పైలట్ హమామ్ అల్-హమ్మామీ తన నేరాన్ని అంగీకరించాడు. విమానాన్ని కూల్చివేయాలని అనుకున్నానని.. పథకం ప్రకారమే కెప్టెన్ స్మిత్ మచ్చర్ దృష్టి మళ్లించి, దాడి చేశానని విచారణలో పేర్కొన్నాడు. తనకు మరణమంటే భయం లేదంటూ వ్యాఖ్యానించాడు. అయితే ఈ కుట్ర వెనుక ఎవరున్నారనే విషయం మాత్రం వెల్లడించలేదు.
అతడికి అంతర్జాతీయ ఉగ్ర ముఠాలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే విషయంపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. హమ్మామీ యూఏఈలోనే జన్మించాడు. తండ్రి ఒమన్ జాతీయుడు. తల్లి సిరియా జాతీయురాలు. షైదుబాయ్‌లో చేరడానికి ముందు అతడు ఒమన్, సిరియా, మొరాకోల్లోనూ గడిపాడు. సిరియాలో సుదీర్ఘకాలం జరిగిన అంతర్యుద్ధ సమయంలో అతడు అక్కడే ఉన్నాడని..అప్పుడే అతడు ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై ఉంటాడని అధికారులు అనుమానిస్తున్నారు. అతడి సోషల్ మీడియాలో వేల సంఖ్యలోఉగ్రవాద పోస్టులు, సందేశాలు ఉన్నట్లు గుర్తించారు. విచారణ కొనసాగుతోందన్నారు.

## జాన్వీ ఏఐ వీడియోపై హైదరాబాద్‌లో కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినీ నటి జాన్వీ కపూర్ ఏఐ వీడియో(ఢీఱఅష్ట్రజఱ౯ా× జఱఎవశీ)పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ‘దేవర’ సినిమాలోని ‘చుట్టమల్లే’ పాటలో జాన్వీని అసభ్యంగా చూపిస్తూ కొందరు నెట్టింట పోస్టులు పెట్టారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి జాన్వీ కపూర్, ఎన్టీఆర్, చిరంజీవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అసభ్యకరమైన కంటెంట్‌ను ఎవరూ చూడొద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఏఐ దుర్వినియోగం కట్టడికి కఠినమైన నిబంధనలు తీసుకురావాలన్నారు.

## వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఖతీఱంష్ట్ర ఝశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు ఈరోజు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.
మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పింది..
మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేస్తే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేయకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరందడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులను పరిష్కరించి మిగిలిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.
కల్యాణలక్ష్మి బకాయిలను చెల్లించాలి..
వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ లేకపోయినా కేసీఆర్ ప్రారంభించారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రతి ఏడాది రూ.2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం రాష్ట్రంలో 2 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.
రైతులకు నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లో రోడ్లు, డ్రైనేజీ, ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలల్లో అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని అన్నారు. గజ్వేల్‌లో కొత్త అభివృద్ధి పనుల కంటే ‘ఇళ్లు, దుకాణాలు అద్దెకు’ బోర్డులే కనిపిస్తున్నాయని తెలిపారు. గజ్వేల్ ప్రజలు ఎవరు ఏం చేశారో గమనిస్తున్నారన్నారు. పనులు చేసిన వారినే ప్రజలు గుర్తిస్తారని.. మాటలు చెబితే ప్రయోజనం లేదని చెప్పారు. కళ్ల ముందు కనిపించే

# విలేకరులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆత్మీయ సమావేశం

- క్రీడా పోటీల నిర్వహణ, నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మీడియా సలహాలు, సూచనలు స్వీకరించిన ప్రభుత్వ విప్



వేములవాడ / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణ తీరుతో పాటు నియోజకవర్గం, వేములవాడ పట్టణ అభివృద్ధిపై జర్నలిస్టులతో విస్తృతంగా చర్చించారు. ముందుగా స్థానికంగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రశాంతంగా, అట్టహాసంగా సాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మెరుగైన ఏర్పాట్లపై పత్రికా ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించి వారి నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు మీడియా సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.అనంతరం వేములవాడ నియోజకవర్గంలో ఎదురవుతున్న పలు సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యంగా రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, వేములవాడ పట్టణ సుందరీకరణ, రహదారుల విస్తరణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ తదితర కీలక పట్టణాభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు వహిస్తున్న పాత్రను అభినందించిన ఆది శ్రీనివాస్, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణానికి చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలనురులో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

- ఐఎంఏ , అశ్విని హాస్పిటల్ సౌజన్యంతో వైద్య సేవలు
- 150 మందికి పైగా రోగులకు ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ
- ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించిన సర్పంచ్ జలగం అరవింద్ రావు

కొనరావుపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)

రాజన్న సిరిసిల్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (×హీూ) ఆధ్వర్యంలో, అశ్విని హాస్పిటల్ సౌజన్యంతో కొలనురు గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోనరావుపేట మండలం కొలనురు గ్రామ సర్పంచ్ జలగం అరవింద్ రావుతో పాటు గ్రామ పంచాయతీ సభ్యులు ముఖ్య నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామం నుంచి 150 మందికి పైగా ప్రజలు తరలివచ్చి వివిధ ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన రోగులందరికీ నిపుణులైన వైద్యులతో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఐఎంఏ (×హీూ) రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు డాక్టర్ చికోటి సంతోష్, ట్రెజరర్ డాక్టర్ జైల్ సింగ్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సాయి కుమార్, అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ గోవర్ధన స్వామిలు స్వయంగా పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే ఆబ్స్టెట్రిక్స్ నిపుణురాలు డాక్టర్ మాధవి, ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ ప్రవీన్ వర్మలతో పాటు ఫైనల్ ఇయర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు, పీఆర్ఓ హరీష్, హాస్పిటల్ సిబ్బంది మరియు ల్యాబ్ టెక్నీషియన్లు పరీక్షల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ఈ ఉచిత వైద్య



శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తమ గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా సేవలు అందించిన సర్పంచ్ జలగం అరవింద్ రావుకు, ఐఎంఏ ప్రతినిధులకు మరియు అశ్విని హాస్పిటల్ వైద్య బృందానికి కొలనురు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ రక్షణ సేనలో భారీ చేరికలు

- సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మజీద్ సమక్షంలో పార్టీలో చేరిన 50 మంది
- కవితక్క ఉద్యమ స్ఫూర్తితోనే పార్టీలోకి: యువత

ఎల్లారెడ్డిపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన (౧=ూ) పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్, మండల నాయకుడు బొమ్మనవేణి పరశు రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 50 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరారు. వారికి పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ మజీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మజీద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ కవితక్క నాయకత్వాన్ని, ఆమె ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ద్వారా 'పాంచజన్యం' విధానంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి-ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా కవితక్క ఈ పార్టీని ఆవిర్భవించారని వివరించారు. కవితక్క ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు.పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కవితక్క చేస్తున్న నిరంతర



పోరాటాలు, ఆమె ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకునే తాము తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ మహిళా ఇన్‌ఛార్జ్ కదిరే రేణుక, బొమ్మనవేణి పద్మ, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల ఇన్‌ఛార్జులు కదిరే భాస్కర్, మార్వాడి దేవరాజు, సీనియర్ నాయకులు అల్లె శంకర్, బందెల రాజు, చరణ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహపూరితంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- క్రీడాకారులను పరిచయం చేసుకున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్
- వేములవాడలో ఘనంగా మూడో రోజుకు చేరిన పోటీలు
- క్రీడాస్ఫూర్తి చాటాలని క్రీడాకారులకు కనికరపు రాకేష్ పిలుపు



వేములవాడ / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ నాయకులతో కలిసి మైదానాన్ని సందర్శించారు. మ్యాచ్‌ల ప్రారంభానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కనికరపు రాకేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడాస్ఫూర్తితో ఆడి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి, భోజనం మరియు ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు పాల్గొని హోరాహోరీగా తలపడుతున్నారు. మైదానంలో కబడ్డీ మ్యాచ్‌లు అత్యంత ఆసక్తికరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం వేధింపులకు వివాహిత బలి..

- భర్త ప్రశాంత్ అరెస్టు, రిమాండ్‌కు తరలింపు: సీఐ రవీందర్..

కొనరావుపేట మండలం / అక్టోబర్ 04 ప్రజాదివాస్




అదనపు వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కే. రవీందర్ తెలిపారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గెంటె రేణుకకు, ప్రశాంత్‌తో వివాహమైంది. కొంతకాలంగా భర్త ప్రశాంత్, అత్త కొమురవ్వ, ఆడబిడ్డ పద్మ అదనపు కట్నం తీసుకురావాలని ఆమెను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారు. వీరి వేధింపులు తీవ్రం కావడంతో మనస్తాపానికి గురైన రేణుక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఠాణాలో ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆదివారం ప్రధాన నిందితుడైన భర్త గెంటె ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్ పేర్కొన్నారు.

# ముక్క శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచుల సమాఖ్య నాయకులు

ఎల్లారెడ్డిపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ ముక్క శంకర్ సతీమణి ముక్క మౌనిక ఇటీవలే మృతి చెందగా, శనివారం జిల్లా మాజీ సర్పంచులు వారి కుటుంబాన్ని నేరుగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ముక్క శంకర్ మరియు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మౌనిక అకాల మరణం తీవ్ర విచారకరమని, ఈ ఆకస్మిక విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులర్పించారు.ఈ పరామర్శించిన వారిలో మాజీ సర్పంచుల జేఏసీ (జీూజ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నాల లక్ష్మణ్, ఆరె మహేందర్, సర్పంచ్ తిరుపతి నాయక్, జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కోల నరసయ్య, మల్యాల దేవయ్య, రవీందర్, కోరుట్లపేట మాజీ ఎంపీటీసీ మధు, నాయకులు సింగారం దేవరాజు, ప్రమోద్, అనిల్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ పట్ల సతీష్ తదితరులు ఉన్నారు.

# నయం కాని కడుపునొప్పి.. నిమ్మపల్లిలో వ్యక్తి బలవన్మరణం

కొనరావుపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)




కడుపునొప్పితో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిమ్మపల్లి గ్రామానికి చెందిన అవధూత సుమన్ (39)కు 14 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి సంతానం లేదు. గత కొంతకాలంగా తీవ్ర కడుపునొప్పి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమన్, వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా నయం కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం (04-10-2026) తన ఇంట్లోని బెడ్‌రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని సోదరుడు అవధూత శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కోనరావుపేట ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.

# ఆర్మూర్ లో ఒకే మందారానికి రెండు కలర్స్ లు

– మంత్రముగ్దులై ఆసక్తిగా తిలకించిన ప్రజలు..

ప్రజాదివాస్



ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఐదో వార్డ్ పరిధిలో గోపిడి సంజీవ్ రెడ్డి-సరోజన రెడ్డి దంపతుల, కుమారులు గోపిడి సుజిత్ రెడ్డి, గోపిడి నిఖిల్ రెడ్డి, కోడళ్ళ గోపిడి వసంత రెడ్డి, గోపిడి వాణిరెడ్డి ల ఇంటి ప్రహరీ గోడ ప్రక్కన గల మందార పువ్వు చెట్టుకు పూసిన పుష్పం అందరిని ఆకట్టుకుంటుంది. మందార చెట్టుకు గల అన్ని పువ్వులు ఒకే కలర్ లో ఉండగా, అదే చెట్టులోని ఒక పువ్వు రెండు కలర్లతో అందంగా విరగ బూసింది. దీంతో ఆ ఏరియాలోని ఆసక్తి గల ప్రజలు మంత్రముగ్దులై మందార పువ్వు చెట్టుకు రెండు కలర్లతో పువ్వు పూయడాన్ని ఆసక్తిగా తిలకించి వారెవ్వా పువ్వు సూపర్ గా ఉంది అని అంటున్నారు.

# నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని సీఐకు వినతి.

– జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక మీడియా ప్రతినిధుల ఫిర్యాదు.



ప్రజాదివాస్

జవహర్‌నగర్ ప్రాంతంలో విలేకరులమంటూ తిరుగుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ సైదులుకు వినతిపత్రం అందజేశారు. జవహర్‌నగర్ పరిధిలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విలేకరుల పేరుతో నిర్మాణాల వద్ద వసూళ్లకు పాల్పడుతున్న వారి సంఖ్య పెరిగిందని స్థానిక విలేకరులు సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి వ్యక్తుల వల్ల నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, నకిలీ విలేకరులపై గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ సైదులు స్పందిస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారం, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. నకిలీ విలేకరుల వ్యవహారంపై పరిశీలన జరిపి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులు, మీడియా సమన్వయంతో పనిచేస్తే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని సీఐ సైదులు అన్నారు.

## రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటిని సన్మానించిన - డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి దంపతులు

ప్రజాదివాస్



లక్ష్మీదేవిపల్లి మండలంలో పర్యటించిన పొంగులేటికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు.తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గం, లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని రేగళ్ళ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్ష్మీదేవిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతసమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు.డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, పాతపాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు

# క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం

– రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆతిథ్యమివ్వడం సంతోషంగా ఉంది
– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఆదివారం వేములవాడ పట్టణంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వారి ప్రత్యేక జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. .వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు ఆతిథ్యమిచ్చే అవకాశం లభించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.గతంలో క్రీడల అభివృద్ధికి సంబంధించి వివిధ బాధ్యతలు నిర్వహించిన సమయంలోనూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యతనిచ్చామని విప్ తెలిపారు. 2008లో శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్న సమయంలో క్రీడలకు సంబంధించి అవార్డు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణలో భాగంగా వాలీబాల్ పోటీలను కరీంనగర్‌లో విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరై పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు.క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశంతో కబడ్డీ పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు, ఇతర బాధ్యతల కారణంగా తేదీలు ఖరారులో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ, సంబంధిత కమిటీ సూచించిన తేదీలకు అనుగుణంగా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు ఆతిథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని విప్ వెల్లడించారు.క్రీడాకారులకు వసతి, భోజనం అందించేందుకు కళ్యాణ మండపాలు, ఇతర అనువైన వేదికలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కమిటీ సూచించిన మెనూ ప్రకారం భోజన ఏర్పాట్లు చేస్తున్నామని, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.తమ ప్రాంతానికి వచ్చిన క్రీడాకారులను అతిథులుగా కాకుండా కుటుంబ సభ్యులుగా భావించి ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. గతంలో వాలీబాల్ పోటీలకు హాజరైన క్రీడాకారులు సైతం స్థానికుల ఆతిథ్యం, ఆత్మీయతను ప్రశంసిస్తూ వెళ్లారని గుర్తుచేశారు. ప్రస్తుతం కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.క్రీడా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, వాటి ద్వారా క్రీడాకారులకు మంచి అనుభూతిని అందించి చిరకాలం గుర్తుండిపోయేలా చూడాలని అన్నారు. సామాన్య కుటుంబాల నుంచి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎదుగుతున్న క్రీడాకారుల కష్టాలను గుర్తించి వారికి అన్ని విధాలా సహకారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు పోటీల ముగింపు వరకు ఇదే విధంగా మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. క్రీడాకారుల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆతిథ్యమిచ్చే అవకాశం కల్పించిన రాష్ట్రస్థాయి కమిటీకి, సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, నిర్వాహకులకు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పించి, వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.





# కబడ్డీ క్రీడాకారులకు ఎనర్జీ డ్రింక్స్ అందజేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

– రాజన్న ఫార్మసీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పంపిణీ
– విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో మూడో రోజుకు చేరిన పోటీలు

వేములవాడ / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)





ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త కబడ్డీ పోటీలు ఆదివారం మూడవ రోజు వేములవాడలో అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారుల శారీరక ఉత్సాహం, శక్తిని పెంపొందించేందుకు వేములవాడ రాజన్న ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎనర్జిటిక్ డ్రింక్ ఏర్పాటు చేశారు. ఈ ఎనర్జీ డ్రింక్‌ను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటగాళ్లకు అవసరమైన శక్తిని అందించేందుకు ముందుకు వచ్చిన రాజన్న ఫార్మసీ యాజమాన్యం సేవలను అభినందించారు. క్రీడాకారులు మైదానంలో ఎంతో ఉత్సాహంతో, గెలుపే ఏకైక లక్ష్యంగా పోటీ పడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ మానేరు నీటి విడుదలకు బీజేపీ పోరాటం ఫలితం

– 700 ఎకరాల వరి పంటకు ఊరట..
స్వీట్లు పంచి సంబరాలు
– రైతు సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాం: కోడె రమేశ్

గంభీరావుపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)



ఎగువ మానేరు నుంచి నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాకు ప్రభుత్వం, అధికారులు స్పందించి నీటిని విడుదల చేశారు. దీంతో దాదాపు 700 ఎకరాల వరి సాగుకు నీరు అందనున్నట్లు రైతులు హర్షం వ్యక్తం చేశారు.రైతుల తరపున చేపట్టిన పోరాటానికి ఫలితం దక్కడంతో బీజేపీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డా. సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఏలేందర్, నాయకులు ఎల్లం అనిల్, సర్వోత్తమ్, నాగరాజు గౌడ్, దేవేందర్ యాదవ్, రాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ చారి, దేవరాజు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేధింపులే కారణమంటూ పురుగుల మందు తాగిన సర్పంచ్

గంగాధర మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండయ్యపల్లి సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఆయన పురుగుల మందు తాగినట్లు స్థానికులు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తనను ఇబ్బందులకు గురిచేస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండడం వల్లే తాను ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు బాధితుడు పేర్కొన్నారు. సర్పంచ్ అస్వస్థతకు గురికావడంతో వెంటనే గమనించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంచల్ శ్రీనుకు ఘన నివాళి



ప్రజాదివాస్

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఏసీ కన్వెన్షనల్ ఎస్ వి డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ చెంచల శ్రీనివాస్దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిరా వీరయ్యగౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు లింగా నాయక్, జాటోత్ లక్ష్మీ మకత్ లాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్,సాజిద్ ఖాన్, రాపర్తి నాగరాజు, ఖాసీ, దాచేపల్లి భరత్, కత్తి వెంకన్న, బాలు, అదిమల్ల కృష్ణ షేక్ రహీం, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, అనంతుల నవీన్, రావుల రమేష్, బూర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట బ్రిడ్జి వద్ద సైడ్ డైవర్షన్ ఏర్పాటు చేయాలి: తాటి

**- రోడ్డు ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి**

ప్రజాదివాస్



ములకలపల్లి: పాల్వంచ నుంచి దమ్మపేట,మందలపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారిపై రాజుపేట వద్ద బ్రిడ్జి కూలిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ములకలపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజుపేట బ్రిడ్జి వద్ద సైడ్ డైవర్షన్‌ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. బ్రిడ్జి కూలిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నందున ప్రయాణికులు, వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే తాత్కాలిక డైవర్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే కూలిన బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపేందుకు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని తాటి వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.

# నిమ్మపల్లిలో ఉరి వేసుకొని ఆత్మహత్య..

కొనరావుపేట మండలం / అక్టోబర్ 04 (ప్రజాదివాస్)



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన అవధూత సుమన్ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు...విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు..సుమన్ ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలు తెలియరాలేదు..పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# అప్పటి బుగ్గారం నియోజకవర్గంలో మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన సేవలు మరువలేనివి : జువ్వాడి అభిమాని పోడేటి రవి

**- స్తంభంపల్లిలో ఘనంగా మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతి వేడుకలు**

ప్రజాదివాస్

అప్పటి బుగ్గారం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మంత్రిగా నియోజకవర్గంలో గాని రాష్ట్రవ్యాప్తంగా మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు చేసిన సేవలు మరిచిపోలేనివని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా జువ్వాడి రత్నాకర్ రావు నిలిచి ఉంటారని స్తంభంపల్లి ఆలయ మాజీ చైర్మన్ పోడేటి రవి అన్నారు ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి కార్యక్రమాన్ని స్తంభం పెల్లి గ్రామ ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి అభిమాని పోడేటి రవి ఆధ్వర్యంలోని జువ్వాడి అభిమానుల మధ్య జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ముందుగా జువ్వాడి రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించినాక పండ్లు పంపిణీ చేశారు అనంతరం పొడేటి రవి మాట్లాడుతూ అప్పటి బుగ్గారం శాసన సభ్యులుగా మంత్రిగా నియోజకవర్గంలో అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మాజీ మంత్రి రత్నాకర్ రావు అభివృద్ధి సంక్షేమాది కార్యక్రమాలను అలాగా నిరుపేదలకు పేదలకు ఎనలేని సేవా కార్యక్రమాలు అందించారు సేవా అభివృద్ధి కార్యక్రమాలను నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయి చెరగని ముద్ర వేశారని రత్నాకర్ రావు అంటేనే అభివృద్ధి సంక్షేమం పేదల పట్ల ప్రేమ అనురాగం అలాగే రైతుల పట్ల దేవాలయాల అభివృద్ధి పట్ల ఇలా ఒక్కటేమిటి నియోజకవర్గ వ్యాప్తంగా ఎనలేని సేవలు అందించారని రత్నాకర్ రావు చేసిన సేవలు గుర్తు చేశారు నీతికి నిజాయితీకి మారుపేరు మాట ఇస్తే కట్టుబడి అభివృద్ధి చేసి చూపించిన ఒకే ఒక నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు అదేవిధంగా రత్నాకర్ రావు నియోజకవర్గంలో లంచం అంటూ అడగాలంటే అధికారులకు ఒక హడల్ జువ్వాడి అంటే భయం దానితో పేద ప్రజలకు న్యాయం ఇలా ప్రజల మన్ననలు పొందిన అజాతశత్రువు ఏకైక నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు అని గుర్తు చేశారు అలాగే రత్నాకర్ రావు స్తంభంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గాని ( కాలనీ) పాఠశాలలు సబ్ స్టేషన్ ఆలయానికి ధూప దీప నైవేద్యం విద్యుత్ సౌకర్యం బోర్వెల్ రోడ్లు కల్వర్టులు సిసి రోడ్లు గ్రామాలలో లొత్తునూరు నుండి స్తంభంపల్లి హైవే రోడ్డు వరకు తారు రోడ్డు చెరువుకు 9 లక్షల 90 వేల తో అప్పుడు తూము మరమ్మత్తు గ్రామ చెరువు అభివృద్ధి కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కటేమిటి అభివృద్ధి అంటేనే రత్నాకర్ రావు ఆయన చేసిన అభివృద్ధి నేటికి మర్చిపోలేము మేము అని అన్నారు ఈ



కార్యక్రమంలో స్తంభంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పోడేటి రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరి ప్రశాంత్ గ్రామ ఉపసర్పంచ్ యాగండ్ల గంగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్ప.లింగయ్య వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అల్లం శంకరయ్య మాజీ ఎంపిటిసి పొడేటి సతీష్ గౌడ్ కుమ్మరి రాజేందర్ రాపాక వెంకటేష్ శ్రీపాద సత్తయ్య జక్కుల మురళి గోరువంతుల సతీష్ గోరువంతుల రవి పాదం భూమయ్య లవంగం తిరుపతి భూ పెల్లి సింహాచలం పాదం నాగరాజు రాజారాం బెస్త భీమన్న చల్లూరి రమణయ్య కాంపల్లి లచ్చయ్య చింతల రాజయ్య జువ్వాడి అభిమానులు గ్రామస్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు
3

# దళిత మహిళ మాధవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి**

**- తల్లమల్ల హసేన్మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ**

ప్రజాదివాస్

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామ సభ సందర్భంగా దళిత మహిళ వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని ప్రముఖ సీనియర్ న్యాయవాది మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు గ్రామ సభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన అత్యంత ఆందోళనకరమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందని, దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో



ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. గ్రామ సభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను కులపరంగా అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ న్యాయవాది తల్లమల్ల హసేన్ మనవి చేశారు. దళితులు, గిరిజనులపై కుల వివక్షకు, దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, మహిళా సంఘాలు విద్యార్థి మేధావి సంఘాలు సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని తలమల్ల హసేన్ పిలుపునిచ్చారు. కుల వివక్షకు తావులేని సమాజం కోసం, దళితులు--గిరిజనుల ఆత్మగౌరవం మరియు రక్షణ కోసం మాల మహానాడు పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్మూర్ మహాత్మ స్వచ్చంద సేవా సంస్థ 74 వ స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**- జర్నలిస్ట్ కాలని, ఆర్మూర్ అధ్యక్షులు సుంకె శ్రీనివాస్**

**- ఆర్మూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆవరణలో స్వచ్ఛ భారత్**

ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణం లో ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కాపెల్లి చిన్న ముత్యన్న మాట్లాడుతూ..మా సొసైటీ ఆవరణలో రైతులకు ఇలాంటి స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం సొసైటీ సీఈఓ అరె రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వారు 74వ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించడం మాకు ఎంతో ఆనందకర విషయం అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని పట్టణంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సంస్థను వారు అభినందించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా 74వ ఆదివారం సొసైటీ ఆవరణలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సొసైటీ ఆవరణలో శుభ్రం చేయడం జరిగింది. అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు జంగిడి భోజన్న, భాశెట్టి గంగారాం,బి ప్రశాంత్, జర్నలిస్టు



రమేష్, మహేష్ అగర్వాల్, ,బట్టు సుమన్ ఎం. గణేష్, ఖుషి వర్ధన్,శ్యాంసుందర్ మరియు సుంకే నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులే గ్రామాల అభివృద్ధికి దారులా..

**- ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించేది ఎప్పుడు..**

**- ఊకే ముత్తయ్యదొర. ఆదివాసి ఉడుశీపట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

ప్రజాదివాస్

అశ్వరావుపేట మండలం లో అశ్వరావుపేట లో ఆదివాసి ఉడుం పట్టు రాష్ట్ర అధ్యక్షుడు ఉకే ముత్తయ్య దొర ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఉకే ముత్తయ్య దొర మాట్లాడుతూ అశ్వరావుపేట దమ్మపేట మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు గుడి బడి అనీ తేడ లేకుండా ఎక్కడబడితే అక్కడ ఆదివాసి గిరిజన గ్రామాల్లో గ్రామానికి ఐదు నుంచి పది వరకు బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి గ్రామాల్లో ఈ షాపులు ఏర్పాటు చేసుకోవాలంటే గ్రామాలలోని దేవుడి గుడికి కట్టాలని వేలం పాట రూపంలో గ్రామంలోని బెల్ట్ షాపులు పెట్టే వారినీ సిండికేట్ చేసుకొని ఐదు నుంచి ఆరు లక్షల వరకు వసూలు చేసుకుంటే గ్రామాల్లో ఎన్ని బెల్ట్ షాపులైనా పెట్టుకోవచ్చు అని రాజకీయ నాయకులు ఎక్సైజ్ అధికారులు తీరు ఉందని గ్రామస్తులు వాపోతున్నారు ఈ మద్యం బెల్ట్ షాపుల వల్ల లూజు విక్రయాలు జరిగి గ్రామాల్లో ఆదివాసి గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారు అనారోగ్యాల పాలవుతున్నారు రోజు వారి కూలి పనులకు వెళితే వచ్చే మొత్తం అంతా మద్యం బెల్ట్ షాపుల్లో అమ్మే ఎంఆర్పి రేట్లు కంటే కోటర్ కి 90 రూపాయలు చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు గిరిజన ఆదివాసులు అధికంగా నష్టపోతూ కుటుంబాలు విచ్ఛిన్నమైనటువంటి పరిస్థితి ఈ గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపుల వలన గ్రామాల్లో మద్యం సేవించడం వల్ల వచ్చే గొడవలు వలన గ్రామాల్లో నేర ప్రవృత్తి పెరిగిపోతోంది దీన్ని కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని మేము ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం లైసెన్స్ దుకాణాలకు అ నుసందానంగా ఈ మద్యం బెల్ట్ షాపులకు వాహనాలు సమకూర్చి రవాణా ద్వారా డోర్ డెలివరీ చేసే పరిస్థితి ఈరోజు అశ్వరావుపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జరుగుతున్నది ఈ తంతు అంతా ఎక్సైజ్ అధికారులు కనుసనల్లోనే జరుగుతుందనేది మేము ఆరోపిస్తూ ఉన్నాం ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఈ రెండు మండలాల్లోని గ్రామాల్లో ఉద్యమాన్ని ఉధృతం



చేస్తామని తెలియజేస్తున్నాం గ్రామ గ్రామాన మహిళలను చైతన్యపరుస్తూ బెల్ట్ షాపు లేకుండా మేము చేస్తామని సందర్భంగా తెలియజేస్తున్నాం తెలంగాణ ఎక్సైజ్ పాలసీకి వ్యతిరేకంగా వీరి చర్యలు ఉండటం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మద్యం అక్రమ వ్యాపారులు వారి ఖాతాలను నింపుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు ఎక్సైజ్ అధికారులు ఈ వ్యవహారానంతటి ని గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ఆదివాసి ఉడుం పట్టు తరఫున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు కంటే కేశవ గౌడ్ జుజ్జూరీ చెన్నారావు నూప రమేష్ ఓకే నాగేశ్వరరావు సున్నం వెంకటేశు మడకం దుర్గారావు మడకం లక్ష్మణ్ సర్యం బుల్లెమ్మ సోయం చుక్కమ్మ మడివి రాజులు తదితరులు పాల్గొన్నారు

# గురుస్వాముల సమ్మేళనం లో ముత్యంరాజు కు ఘనంగా సన్మానం

ప్రజాదివాస్



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్. రంగు ముత్యంరాజు గురుస్వామి ని విజయవాడ నగరం లో జరిగిన గురుస్వాముల సమ్మేళనం లో ఘనంగా సన్మానించారు. విజయవాడ నగరం ఏ వి ప్యాలెస్ లో ఆదివారం అయ్యప్ప మహా సంకల్పం శంఖరావం కార్యక్రమం సందర్భంగా గురుస్వాముల సమ్మేళనం ను మహా సంకల్ప కార్యనిర్వాహక కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి డాక్టర్ రంగు ముత్యం రాజు గురుస్వామి ఇట్టి సమావేశం నకు అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా హాజరైనారు. ఈసందర్బంగా వారిని కమిటీ చైర్మన్ సి ఏ సుంకరి అక్కయ్య నాయుడు, ఏ బి ఏ పి జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 22 నా విజయవాడ నగరం లో జరగనున్న అయ్యప్ప మహా సంకల్పం పూజ కార్యక్రమం విజవంతం అయ్యో విదంగా గురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు కృషి చేయాలని కోరారు. తనను సన్మానించిన కమిటీ సభ్యులకు ముత్యం రాజు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# జవహర్ నగర్ అసహజ మరణాలపై ప్రజా ఉద్యమం!

ప్రజాదివాస్

జవహర్ నగర్ డంపింగ్ యార్డు ప్రభావంతో స్థానికంగా జరుగుతున్న మరణాలన్నీ రాంకీ చెత్త డంపింగ్ వల్ల పరోక్షంగా జరుగుతున్న హత్యలేనని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. డంపింగ్ ప్రభావిత ప్రాంతాల్లో రోజురోజుకు అనారోగ్యాలతో చనిపోతున్న వారి సంఖ్య ఆందోళనకరంగా మారుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసహజ మరణాలపై ప్రజలను చైతన్య పరిచి, త్వరలోనే ఒక పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని వారు స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు దుష్ప్రభావం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురై, సెప్టెంబర్ 26న మరణించిన బొల్లం కృష్ణ నివాళి కార్యక్రమం ఆదివారం రోజు జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని గబ్బిలాలపేట,



వైయస్సార్ నగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జేఏసీ చైర్మన్ షేక్ షావలి, కో-కన్వీనర్లు, వివిధ ప్రజా సంఘాల నేతలు బొల్లం కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధితులకు ఉచిత వైద్యం, తాగునీరు అందించాలి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. బొల్లం కృష్ణ లాంటి అకాల మరణాలు ఇకముందు సంభవించకుండా ఉండాలంటే ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు నుండి వెలువడుతున్న విషవాయువులను తక్షణమే నివారించాలని, ఈ ప్రాంత ప్రజలందరికీ ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, మృతి చెందిన బొల్లం కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం, పిఓడబ్ల్యూ (విముక్తి) నేత గడిపే సునీత, జర్నలిస్ట్ కొన్నె వేణు, శారద, సీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కార్యవర్గ సభ్యులు శ్రీదేవి, సిటీ కమిటీ వసంత, అల్లూరి సావిత్రి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# విద్యుత్ స్తంభాలు మరియు స్థానిక సమస్యలపై క్షేత్రస్థాయి పర్యటన

ప్రజాదివాస్



జవహర్ నగర్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీ సుక్కమ్మ బస్తిలో నెలకొన్న విద్యుత్ స్తంభాలు మరియు ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని వీర్ల బుజంగం ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలకు సంబందించిన సమస్యలను, విద్యుత్ వైర్లు ఏర్పాటు మరియు కాలనీ వాసులు ఎదురుకొంటున్న పలు ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి వాటి పరిస్కార మార్గాలను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ సాహకారం తో కాలనీ సమస్యలు పరిష్కరిస్తానని జవహర్ నగర్ మాజీ మేయర్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతి కోటేశ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ , మాజీ కార్పొరేటర్ మనోధర్ రెడ్డి , డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్ ,రఫిక్ కన్నీబోయిన రాజు యాదవ్ నగేష్ అర్జున్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన మహిళ ప్రణాళికతో మోసం చేశారని ఆవేదన

**- 26 ఏళ్లకే జీవితం పాడైందని కన్నీరుమున్నీరు గర్భవతినని తెలిపిన మహిళ**

ప్రజాదివాస్

నందిగామ పట్టణానికి చెందిన బి సోమేశ్వరి దేవి తనకు న్యాయం చేయాలని కోరుతూ నందిగామ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు తన భర్తతో మూడు సంవత్సరాల క్రితం విడాకులు తీసుకున్న అనంతరం షేక్ మహబూబ్ సుభానితో పరిచయం ఏర్పడిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు
2024లో పెనుగంచిప్రోలులోని ఓ ఆలయంలో సుభానిని వివాహం చేసుకున్నామని అనంతరం కలిసి జీవించామని సోమేశ్వరి తెలిపారు తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని ప్రస్తుతం తాను గర్భవతినని పేర్కొన్నారు రూ.6 లక్షల నగదు బంగారం ఇచ్చానని ఆరోపణ సుభానికి సుమారు రూ.6 లక్షలను నగదు రూపంలో ఇచ్చానని తన బంగారం కూడా ఇచ్చినట్లు సోమేశ్వరి తెలిపారు అనంతరం తనతో ఎలాంటి సంబంధం లేదని తన మొదటి భార్యే కావాలని చెప్పి వెళ్లిపోయారని ఆమె ఆరోపించారు ఇటీవల సుభాని ఇంటికి వెళ్లి తన డబ్బు బంగారం గురించి అడిగినప్పుడు తన స్కూటీని మాత్రమే తిరిగి ఇచ్చి పంపించారని తెలిపారు బంగారం గురించి అడగగా లేదని చెప్పారని మరోసారి అడిగితే ప్రాణాలు తీస్తామని బెదిరించినట్లు ఆమె ఆరోపించారు 26 ఏళ్లకే జీవితం పాడైందని ఆవేదన 26 సంవత్సరాల



వయసులోనే నా జీవితం పాడైపోయింది నమ్మిన వ్యక్తి వల్ల నేను ఈ పరిస్థితికి వచ్చాను అంటూ సోమేశ్వరి కన్నీరుమున్నీరుగా వాపోయారు తనకు న్యాయం చేసి తన డబ్బు బంగారం తిరిగి ఇప్పించాలని పోలీసులను కోరారు ఈ ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది

# అత్యాధునిక ఆర్థో బెజవాడ హాస్పిటల్స్ డాక్టర్ చలసాని ప్రశాంత్ చికిత్సలపై అవగాహన

ప్రజాదివాస్



నందిగామ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆలస్యం చేయకుండా సంబంధిత నిపుణులైన వైద్యుల వద్దకు తరలించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు సూచించారు నందిగామ ఆర్ఎస్ గార్డెన్స్‌లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నందిగామ డివిజన్ గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు బెజవాడ ఆర్థో హాస్పిటల్స్ అండ్ డయాగ్నస్టిక్స్ సౌజన్యంతో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ చలసాని ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మోకాళ్లు భుజాల సమస్యల ఎముకలు కీళ్ల గాయాలు ఆర్థ్రోస్కోపీ కీహోల్ సర్జరీ జాయింట్ రీప్లేస్‌మెంట్ తదితర ఆధునిక చికిత్సా విధానాలపై గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించారు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ తమ కుటుంబం ఆరు దశాబ్దాలుగా వైద్యరంగంలో సేవలందిస్తోందని తెలిపారు బెజవాడ హాస్పిటల్స్‌లో అత్యవసర వైద్య సేవలతో పాటు వివిధ ఇన్సూరెన్స్ పథకాలు ఎన్టీఆర్ వైద్య సేవ సీఎంఆర్ఎఫ్ నిబంధనల మేరకు చికిత్సలు అందిస్తున్నట్లు వివరించారు అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో నిపుణుల వైద్య సేవలు అందేలా గ్రామీణ వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు కార్యక్రమంలో నందిగామ డివిజన్‌కు చెందిన పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు

# దసరా పండుగకు ప్రత్యేక బస్సు సర్వీసులు

ప్రజాదివాస్

దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సూర్యాపేట డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసులు ఈ నెల 10 నుంచి 21వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల నుంచి సూర్యాపేటకు వచ్చే ప్రయాణికులు సూర్యాపేట నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట నుంచి బయలుదేరే శ్రీశైలం బస్సుకు కూడా ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను వినియోగించుకుని తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సుఖవంతంగా కొనసాగించాలని కోరుకుంటున్నట్లు డిపో మేనేజర్ స్పష్టం చేశారు.



# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి..

-కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాదివాస్
నిర్మాణంలో ఉన్న కొత్త ఇంటిలో బల్బు ఫిట్టింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన నూకల మమత (43), మల్లేష్ భార్య, శుక్రవారం సాయంత్రం తన కొత్త ఇంటిలో బల్బు ఫిట్టింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మమతకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె చెన్నైలోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మమత మృతితో భర్త మల్లేష్‌తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



కొత్త ఇంటిలో జరిగిన ఈ ఘటన ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది.కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం మమత కుటుంబాన్ని పరామర్శించారు. మమత మృతికి సంతాపం తెలిపి, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మమత కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

28

# అశ్వారావుపేట మినీ స్టేడియంలో అండర్-20 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



ప్రజాదివాస్
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో అక్టోబర్ 10, 11, 12 తారీకులలో తెలంగాణ అండర్-20 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొనే అవకాశం ఉంది. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి భోజనం తదితర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీన ఇదే వేదికపై బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కబడ్డీ క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అండర్-20 కబడ్డీ పోటీలను బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు.

# డీజేఎఫ్ రాష్ట్ర మహాసభల నిర్వహణపై మంత్రి దామోదరతో చర్చ

- వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన డీజేఎఫ్ నాయకులు

ప్రజాదివాస్
దళిత జర్నలిస్ట్స్ ఫోరం (డీజేఫ్ ) వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు డీజేఎఫ్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయరాజు, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్,



సలహాదారుడు కిషన్ రావు తదితరులు మంత్రిని కలిసి పలు అంశాలపై చర్చించారు.ప్రధానంగా దళిత జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించిన అంశాలపై మంత్రి దామోదర రాజనర్సింహ తో చర్చించినట్లు డీజేఎఫ్ నాయకులు తెలిపారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు, ఫోరం భవిష్యత్ కార్యక్రమాలు, మహాసభల నిర్వహణ తదితర అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు.డీజేఫ్ వ్యవస్థాపకులు కాశపోగు జాన్ సూచనలు, ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఫోరం కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని నాయకులు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న... ముమ్మారెడ్డి ప్రేమకుమార్



ప్రజాదివాస్
ఉమ్మడి నల్గొండ జిల్లా చౌటప్పల్ లో జనసేన నాయకుడు ఆముదల పరమేష్ ఏర్పాటు చేసినటువంటి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశశీ కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు , జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ , మచ్చా సుధాకర్ ,మిరియాల రామకృష్ణ,ప్రజిత్ గౌడ్, శ్రీధర్ శర్మ, శిరీష ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్స్ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు మనం ఇక్కడ కలవడానికి ఒక ముఖ్యమైన కారణం ఉంది. అదే రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా ప్రతిష్ఠమైనది, చాలామంది ఇంజనీరింగ్, డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి రకరకాల ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడ్డారు.కానీ సమాజంలో గ్రాడ్యుయేట్ల సమస్యలు ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి అవకాశాలు ఇలాంటి వాటిపై చట్టసభల్లో మాట్లాడే సరైన గొంతు మనకు అవసరం. చదువుకున్నవాళ్లగా మీ ఓటు చాలా విలువైనది. మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగలిగే తెలివైన, నిజాయితీ ఉన్న అభ్యర్థి గడల శ్రీనివాసరావు ని ఎన్నుకోవాలని తెలియజేసారు.చదువుకున్నవాళ్లు ఓటింగ్ శాతంలో వెనుకబడిపోతున్నారనే పేరు ఉంది. ఆ పేరును మనం మార్చాలి, పట్టభద్రులు అందరు వారి ఓటును వినియోగించుకోవాలని కోరారు.

# డెంగ్యూ బాధితురాలికి సకాలంలో ఏ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ అందజేత..

ప్రజాదివాస్
డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళకు సకాలంలో ఏ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ అందించి మానవత్వాన్ని చాటారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న




సక్కు (38)కు ఏ పాజిటివ్ రక్త కణాలు అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన సిద్ధంబర్ స్పందించి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు మాట్లాడుతూ. డెంగ్యూ బాధితుల్లో ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్లేట్‌లెట్స్ అవసరం ఏర్పడుతుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి రక్త కణాలు అందించేందుకు సేవాదళ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, దానం చేసిన రక్త కణాలు కొంతకాలంలోనే శరీరంలో తిరిగి ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాత సిద్ధంబర్‌ను డాక్టర్ బాలు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేబీఎస్ రక్తనిధి కేంద్రం నిర్వాహకులు జీవన్, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ



ప్రజాదివాస్
ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ వృథ్యాప్య పెన్షన్స్ నందిగామ లో అక్టోబర్ నెల (70 వ నెల) వాసవీ వృథ్యాప్య పెన్షన్స్ పంపిణీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది ఒక్కో కుటుంబానికి 750:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500-00 పంపిణీ జరిగిందిస్వర్గీయ శ్రీమతి కపిలవాయి ధనలక్ష్మీ స్మరించుకుంటూ వారి భర్త శ్రీ కపిలవాయి మల్లికార్జునరావు వారి కుమారుడు శ్రీ కపిలవాయి గంగాధర్ ళిగంగరి యూక్ సౌజన్యంతో పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో గంగాధర్ వారి బంధువులు తాయారు కందుకూరి అరుంధతి తదితరులు పాల్గొన్నారు

# దంతాలపల్లిలో జనసేన ఆత్మీయ సమావేశం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలని పిలుపు

ప్రజాదివాస్



ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దంతాలపల్లి మండలంలో జనసేన పార్టీ ఆత్మీయసమావేశం ఉత్సాహభరితంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు మూలా హరీష్ గౌడ్, గుడిబండ రవీంద్ర గౌడ్ హాజరై, ఎన్నికలకార్యాచరణపైనాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశంచేశారు. ప్రతి పట్టభద్రుడిని గౌరవంగా కలిసి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీపై నమ్మకాన్ని పెంచాలని సూచించారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ బలోపేతానికి అవకాశంగా తీసుకుని మండల, గ్రామస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పీఓసీ సభ్యులు చింత రమేష్, జలగం సందీప్ గౌడ్, మార్క కృష్ణకర్, పులుగుజ్జ వీరన్న, మద్దెల మనోజ్ కుమార్, సూరారపు ఉపేందర్, వంగూరి నరేష్, ఈసం అఖిల్, పులుగుజ్జ అజయ్, అడిదాల సాగర్, రామ్ శెట్టి సాయి, మైనార్టీ నాయకులు నమాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యుల్లోని 10 కుటుంబాలకు ఉచిత పెన్షన్ పంపిణీ

ప్రజాదివాస్
ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ వృథ్యాప్య పెన్షన్స్ నందిగామ లో అక్టోబర్ నెల (70 వ నెల) వాసవీ వృథ్యాప్య పెన్షన్స్ పంపిణీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది ఒక్కో కుటుంబానికి 750:00 చొప్పున 10 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ 7,500-00 పంపిణీ జరిగిందిస్వర్గీయ శ్రీమతి కపిలవాయి ధనలక్ష్మీ స్మరించుకుంటూ వారి భర్త శ్రీ కపిలవాయి మల్లికార్జునరావు వారి కుమారుడు శ్రీ కపిలవాయి గంగాధర్ ళిగంగరి యూక్ సౌజన్యంతో పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో గంగాధర్ వారి బంధువులు తాయారు కందుకూరి అరుంధతి తదితరులు పాల్గొన్నారు

